మంథని రూరల్ : లక్కేపూర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కమాన్‌పూర్ : పెంచికల్ పేట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముత్తారం : అడవిశ్రీరాంపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

పుట్ట మధును ఓటుతో ఆశీర్వదించండి

- మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ
- జోరుగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

మంథని : పవర్ హౌజ్‌కాలనీలో మహిళ కు బొట్టు పెడుతున్న పుట్ట శైలజ

మంథని, నవంబర్ 14: మంథని అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ప్రజలు ఓటు వేసి ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ కోరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ తరపున పట్టణంలోని పవర్‌హౌస్‌కాలనీలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వార్డులో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. మహిళలకు బొట్టు పెట్టి పుట్ట మధును గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పుట్ట శైలజ మాట్లాడారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే మంథనితో పాటు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఆమె వెంట బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆరెపల్లి కుమార్, వీకే. రవి, పుట్ట పద్మ, కుర్ర లింగయ్య, కొట్టే రమేశ్, యాకుబ్, గొబ్బూరి వంశీ, పాల్గొన్నారు.

పుట్ట మధూకర్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

మంథని రూరల్,నవంబర్ 14: ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ఎక్కెటి అనంతరెడ్డి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ ఆకుల కిరణ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ యాదవ్ కోరారు. మండలంలోని ఎక్లాస్‌పూర్, లక్కెపూర్, పుట్టపాక, ఆరెంద, గోపాల్‌పూర్, నాగెపల్లి, అడవి సోమన్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ పథకం లేని ఇల్లు.. అభివృద్ధి జరగని ఊరు లేదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చెన్నవేన సదానందం, రోడ్డ మమత శ్రీనివాస్, కెక్కర్ల సునీత, మాసిరెడ్డి శ్రీకళ, మిట్ట సత్యనారాయణ, ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్, నాయకులు పెట్టం రామస్వామి, వేల్పుల గట్టయ్య, రాజశేఖర్, మైదం శ్రీధర్, లొడారి రాములు, మంథని లక్ష్మణ్, జంజర్ల శేఖర్, అయిలి సత్యనారాయణ, రాజేందర్ రెడ్డి,మహేందర్, కొత్త శ్రీనివాస్,రమేశ్ ఉన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

ముత్తారం నవంబర్ 14: మండల కేంద్రంలో వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు, అడవిశ్రీరాంపూర్‌లో మహిళా విభాగం అధ్యక్షురాలు పప్పు స్వరూప చంద్రమౌళి, కొమ్ము సుగుణ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ తుంగాని సమ్మయ్య, ఉప సర్పంచ్‌లు మద్దెల దివాకర్, దేవునూరి సతీశ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పోతుపెద్ది రమణారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పప్పు చంద్రమౌళి,ఎఎంసి మాజీ చైర్మన్ నాంసాని సమ్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రాకేశ్, నిమ్మతి రమేశ్, అడవి శ్రీరాంపూర్ మహిళా కమిటీ అధ్యక్షురాలు సాద కొమురక్క, ఉపాధ్యక్షురాలు నిమ్మతి ప్రేమలత, నాయకులు పోతుపెద్ది సుజాత, అయిలి శైలజ, అల్గం రవి, అల్గం సారయ్య, తూండ్ల చందు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంట్ కోతలే..

రామగిరి, నవంబర్14 : కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంట్ కోతలు తప్పవని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శంకేసి రవీందర్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మ్యాదరవేన కుమార్ అన్నారు. రత్నాపూర్ రామగిరి ఖిల్లాలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో ఉపాధి కూలీలతో సమావేశమయ్యారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ప్రజలకు అందుబాటులో ఉంటున్న బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, ధర్మల శ్యామల, మండల ఇన్‌చార్జి మద్దిపాటి శ్రీనివాస రావు, కొమ్ము సుగుణ,వార్డు సభ్యులు కెక్కర్ల ఉష అశోక్, బొంగురాల రవి, బీఆర్ఎస్ నాయకులు సందెవేన కుమార్, పానగంటి ప్రశాంత్, దాసరి మల్లి, ఇజ్జగిరి సంపత్, కెక్కర్ల చిన్న వెంకన్న,రెడ్డి యాదవ్,కీర్తి చిరంజీవి, బెజ్జలా పెద్ద రాజయ్య,మామిడి రాజయ్య పాల్గొన్నారు. లోంకకేసారంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ ప్రచారం నిర్వహించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుల అబద్దాలు నమ్మి మోసపోయారని, మళ్లీ ఎన్నికలు వచ్చాయని నోట్ల సంచులతో వచ్చి పుట్ట మధూకర్ పై చిల్లర మాటలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. వాళ్ల మాటలు నమ్మి ఆగం కావద్దని, ఈనెల 30న కారు గుర్తుకు ఓటు వేసి మధూకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాముత్తారం : పార్టీలో చేరిన కనుకునూర్ గ్రామస్తులతో పుట్ట మధు

మంథని : వృద్ధురాలికి మ్యానిఫెస్టో కార్డు అందజేస్తున్న పుట్ట శైలజ

బీఆర్ఎస్‌లో చేరిక

మహాముత్తారం, నవంబర్ 14 : మండలంలోని కనుకునూర్ గ్రామానికి చెందిన 30 మంది మంగళవారం బీఆర్ఎస్‌లో చేరగా, మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు, మంథని నియోజకవర్గంలో పుట్ట మధు చేసిన సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుడుముల లక్ష్మి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు మార్క రాముగౌడ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే..

కమాన్‌పూర్, నవంబర్ 14: మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సేని పార్టీ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. పెంచికల్ పేట్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తరపున ఎన్నికల ప్రచారం చేశారు. కమాన్‌పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కొండ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

రామగిరి : వేషధారణలో చిన్నారులు

మంథని రూరల్ : బాలల దినోత్సవం లో ఉపాధ్యాయులుగా విద్యార్థులు

కమాన్‌పూర్ : బాలల దినోత్సవంలో వేషధారణలో చిన్నారులు

కమాన్‌పూర్, నవంబర్ 14.భారత తొలి ప్రధాని నెహ్రూ జయంతి సందర్భంగా మండలంలోని పలు పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవం నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో హాజరై అలరించారు. స్కూళ్లలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా కరస్పాండెంట్‌లు ఆర్నకొండ వినయ్ కుమార్, చదువు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఆర్నకొండ సౌమ్య, తిరుపతి, కుమార్, పర్వీన్, నల్లవెల్లి భారతి, అనూష, శ్రీలత, జ్యోత్స్న, లక్ష్మి. వసంత, సంధ్య, కవిత, మౌనిక, విజయలక్ష్మి, వనిత, శిరీష, సౌజన్య, భూలక్ష్మి, శారధ, గౌతమి, రుతుత్వ, పద్మ పాల్గొన్నారు.

ముత్తారం నవంబర్ 14: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఓడేడ్ ప్రగతి పాఠశాల విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గాండ్ల మల్లయ్య, ఉపాధ్యాయులు దేవేందర్, రమేశ్, యాసిన్, సుమలత పాల్గొన్నారు.

గుంజపడుగు ఉన్నత పాఠశాలలో..

మంథని రూరల్, నవంబర్14: మండలంలోని గుంజపడుగు ప్రభుత్వ హై స్కూల్‌లో బాలల దినోత్సవం నిర్వహించారు. స్వయం పరిపాలన దినోత్సవం పాటించి విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం శివలీల, ఉపాధ్యాయులు సురేశ్, పోచయ్య, సంగీత, స్వామి, భూమయ్య,రవీందర్, స్వామి, అపర్ణ, వామన మూర్తి, మాధురి పాల్గొన్నారు.

రామగిరి, నవంబర్ 14 : కల్వచర్లలోని కృష్ణ వేణి టాలెంట్ స్కూల్, బేగంపేటలోని సాయి ప్రగతి విద్యానికేతన్‌లో తొలి ప్రధాని నెహ్రూ జయంతి నిర్వహించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, బహుమతులు అందించారు. కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.